

# ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 19-04-2025 | సంపుటి - 22 సంచిక - 354 రూ : 4 పేజీలు: 8


## గంట కురిసింది..
# నగరం జడిసింది

- హైదరాబాద్‌లో ఈదురు గాలులు.. వాన బీభత్సం
- కూలిన చెట్లు.. స్తంభించిన జనజీవనం
- పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం
- మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పంటలకు నష్టం
- నర్సాపూర్‌లో వరి పైరు దెబ్బతిని రైతుకు గుండెపోటు

హైదరాబాద్ : ఈదురు గాలులు, భారీ వర్షంతో హైదరాబాద్ జనజీవనం స్తంభించింది. శుక్రవారం పగలంతా భానుడి భగభగలతో బెంబేలెత్తిన భాగ్యనగరంపై సాయంత్రం వరుణుడు విజృంభించాడు. 6 గంటలకు మొదలైన వాన.. దాదాపు గంటపాటు కుండపోతగా కురిసింది. బలమైన ఈదురుగాలులకు నగరవ్యాప్తంగా సుమారు 60 చెట్లు కూలడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర

తరువాయి 2లో





## 'ఈవ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్' ఈ నెల స్వచ్ఛాంధ్ర థీమ్

- అగ్రరాజ్యం ఉగ్రరూపం

**అమరావతి:** 'ఈవ్యర్థాల సేక రణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్ చేయడం' అనే థీమ్‌ను ఈ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎంచుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎక్కడికక్కడ ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 'రెడ్యూస్, రీయూజ్, రీసై కిల్' ఈవ్యర్థ సేకరణ కేంద్రాల నినాదం కావాలని శుక్రవారం ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. 'చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు, రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఎన్జీ వోలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత పాల్గొనాలి. స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు తీసు కెళ్లడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి'' అని చంద్రబాబు సూచించారు.

# గ్రామానికో రెవెన్యూ ఖాతా..

## సెక్షన్ 13(12) ద్వారా వీలు కల్పించిన భూ భారతి

- నీటి వనరులు, ప్రభుత్వ.. పట్టా భూముల వివరాల నమోదు
- ఏటా డిసెంబరు 31న అచ్చు వేసి పదిలపరిచేలా నిబంధన

హైదరాబాద్‌రా: హైదరాబాద్: ప్రతి రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే.. ఇకపై ప్రతి గ్రామానికో రెవెన్యూ ఖాతా(విలేజ్ ఎకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం కొత్త చట్టం భూ భారతిలో నిబంధన తీసుకొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్‌లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆర్వోఆర్2020తో అది రద్దయ్యింది. ఒకే కాలమ్‌తో పహాణీ ఏర్పాటు చేశారు. చేతిరాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్‌లైన్ చేసేశారు. ముద్రణ ప్రతులు అందుబాటులో లేవు. తాజాగా ప్రతి గ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వోఆర్2025 చట్టం వీలు కల్పిస్తోంది. దీని వల్ల

తరువాయి 2లో




## ప్రజలు భారీగా తరలి వస్తారు..

- రజతోత్సవ సభపై కేసీఆర్

హైదరాబాద్ : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న భారాస రజతోత్సవ సభ కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, లక్షల మంది తరలి రావడం ఖాయమని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. సభకు వచ్చే వారికి ఎక్కడా ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం

తరువాయి 2లో





## హైదరాబాద్‌లో
# ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

- న్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు
- రూ.562 కోట్లతో రుద్రారంలో 'తోషిబా' కొత్త ఫ్యాక్టరీ
- ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందాలు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

2లో




నిజాయితీకినిలువెత్తునిదర్శనం,స్నేహశీలి,మృదుస్వభావి, సేవతత్పరుడు ,రాజకీయంగా కొంతమంది అనునిత్యం అధపాతలనికి తొక్కలని అవీరమంగా ప్రయత్నిస్తున్న వారి ప్రయత్నాలను తిప్పికొడుతూ.. సమరం లో సాగిన శరమ్ములగా వెన్నుచూపకుండ, నమ్మిన సిద్ధాంతం కోసం, తన అనుకొనే ప్రజల కోసం ముందుండే యువనేత ప్రజా నాయకుడు, బీజేపీ నేత వడ్డేపల్లి రాజన్న కు ముదస్తుగా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

వడ్డేపల్లి అభిమాన సంఘం..
మీ అంబాల మహేష్ గౌడ్..


## కబ్జాలు, భూ దందాలు సహించం

* ఇందులో కూటమి నేతలున్నా ఉపేక్షించం
* జిల్లాలకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తా
* ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



2లో




## 1,000 మంది విదేశీ విద్యార్థుల వీసాల రద్దు

- ట్రాఫిక్ ఉల్లంఘన ఘటనల్లోనే ఎక్కువంటున్న కాలేజీలు
- న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న కొందరు బాధితులు
- చదువు పూర్తికాకుండానే స్వదేశాల బాటలో మరికొందరు

2లో

## అదాన్ డిస్టిలరీస్ వెనక
# మిథున్‌రెడ్డి...!

- రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డితో కలిసి నా దగ్గరకొచ్చారు
- వారి అభ్యర్థనతో అరబిందో నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించా
- మద్యం విధానంపై తొలి రెండు భేటీలు మా ఇంట్లోనే

2లో



# 1,000 మంది విదేశీ విద్యార్థుల వీసాల రద్దు

వాషింగ్టన్: అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపుతున్నారు. గడిచిన కొన్ని వారాల్లోనే 1000 మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసినట్లు సమాచారం. దీంతో ట్రంప్ యంత్రాంగం తీరుపై అనేక మంది విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. వీసా రద్దు చేసే క్రమంలో ఫెడరల్ ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని వాదిస్తున్నారు.

**డిపోర్టేషన్ ముప్పు!**

వీసాలను రద్దు చేస్తూ ఫెడరల్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వందలాది విదేశీ విద్యార్థులకు నిర్బంధం, డిపోర్టేషన్ ముప్పు పొంచి ఉంది. హార్వర్డ్, స్టాన్ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్, ఒహాయో స్టేట్ యూనివర్సిటీ సహా కొన్ని చిన్న కాలేజీల విద్యార్థులు ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. మొత్తంగా మార్చి చివరి వారం నుంచి ఇప్పటివరకు 160 కాలేజీల నుంచి సేకరించిన వివరాల ప్రకారం.. కనీసం 1024 మంది విద్యార్థుల వీసాలు రద్దు అయినట్లు అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది. ఇదే సమయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చర్యలకు వ్యతిరేకంగా కోర్టుల్లో దావాలు వేస్తున్న విద్యార్థులు.. తమ వీసా రద్దు చేయడానికి ప్రభుత్వం వద్ద ఎటువంటి సమర్థనీయ అంశాలు లేవని వాదిస్తున్నారు.

**అరెస్టు, నిర్బంధం ప్రమాదం**

విద్యార్థి వీసా రద్దైతే.. ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించే ప్రమాదం ఉంది. అందుకే అరెస్టుకు భయపడిన కొందరు విద్యార్థులు చదువులు పూర్తి చేయకుండానే దేశం విడిచి వెళ్తున్నట్లు సమాచారం. ఇలా వీసా రద్దు, అరెస్టు చేయడం వంటి చర్యలు.. విదేశీ విద్యార్థులను అమెరికా చదువుల పట్ల నిరుత్సాహానికి గురిచేస్తాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏయే అంశాల ఆధారంగా వీటిని రద్దు చేస్తున్నారనే దానిపై క్లారిటీ లేకపోవడం విద్యార్థుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని చెబుతున్నారు.

**సంప్రదింపుల్లో కాలేజీలు**

మరోవైపు, విద్యార్థుల్లో భరోసా కల్పించేందుకు ప్రయత్నిస్తున్న కొన్ని కాలేజీలు.. వీసాల రద్దుకు సంబంధించి ఫెడరల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొంటున్నాయి. మరికొన్ని విద్యాసంస్థలు మాత్రం విద్యార్థులకు ప్రయాణాల్లో జాగ్రత్తలపై సూచనలు చేస్తున్నాయి. పాస్‌పోర్టులు, ఇమ్మిగ్రేషన్ దస్త్రాలను తమవెంట ఉంచుకోవాలని చెబుతున్నాయి.

**ఎందుకు రద్దు చేస్తున్నారు?**

వీసా రద్దుకు అనేక కారణాలు చూపెడుతున్నప్పటికీ.. చిన్నచిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన ఘటనలే ఎక్కువగా ఉన్నాయని గుర్తించినట్లు కాలేజీలు పేర్కొంటున్నాయి. మరికొన్ని కేసుల్లో మాత్రం విద్యార్థులను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారనే విషయంపై స్పష్టత లేదు.

# జేఈఈ మెయిన్‌లో మనోళ్లే నం.1

హైదరాబాద్: జేఈఈ మెయిన్‌లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. బనిబ్రత మాజీ, వంగల అజయ్‌రెడ్డి 300కి 300 మార్కులు పొందటంతో ఇద్దరికీ ఒకే ర్యాంకు కేటాయించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరికి కూడా ఒకటో ర్యాంకు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఈసారి వయసు కొలమానం తొలగించడంతో సమానమైన మార్కులు వచ్చిన వారికి ఒకటే ర్యాంకు కేటాయించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) శుక్రవారం అర్ధరాత్రి ఫలితాలను వెల్లడించింది. మధ్యాహ్నం సవరించిన తుది కీని విడుదల చేసిన ఎన్‌టీఏ 19వ తేదీ నాటికి ర్యాంకులు విడుదల చేస్తామని ప్రకటించింది. చిత్రంగా 18వ తేదీ అర్ధరాత్రే వెల్లడించింది. ఈడబ్ల్యూఎస్ విభాగంలో కూడా అజయ్‌రెడ్డి ప్రథమ ర్యాంకు దక్కించుకున్నారు. అజయ్‌రెడ్డి సొంతూరు ఏపీలోని నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు. 9వ తరగతి నుంచి హైదరాబాద్‌లోనే చదువుతున్నారు. ఈసారి జనరల్ విభాగంలో కటాఫ్ ర్యాంకు 93.102 పర్సంటైల్‌గా నిర్ణయించారు. గత ఏడాది అది 93.236గా ఉంది.

**మొత్తం 14.75 లక్షల మంది పరీక్షలు రాశారు.**

జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్ 80.383, ఓబీసీ 79.431, ఎస్సీ 61.15, ఎస్టీ 47.90 పర్సంటైల్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయించారు. ఈ స్కోర్‌కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందిన వారు మాత్రమే మే 18వ తేదీన నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ, హర్ష్ ఎ.గుప్తా, అజయ్‌రెడ్డి ఉండగా...ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ ఉన్నారు.

# కబ్జాలు, భూ దందాలు సహించం

(మొదటిపేజీ తరువాయి)

అమరావతి: భూ దందాలు చేసినా, తప్పుడు దస్తావేజులు సృష్టించినా, కబ్జాలకు పాల్పడ్డా సహించేది లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఈ విషయాన్ని భూ నేరాలకు పాల్పడేవారికి కఠినంగా తెలియజేయబోతున్నామని తెలిపారు. కష్టపడి సంపాదించుకున్న చిన్నపాటి జాగాలు, వారసత్వంగా వచ్చిన భూముల్ని కాపాడుకోవడం కోసం సామాన్యులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, ప్రజల ఆస్తులకు కూటమి పాలనలో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూకబ్జాలు, ఆక్రమణలపై తన కార్యాలయానికి వచ్చిన అర్జీలపై శుక్రవారం ఆయన అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కూటమి ప్రభుత్వం ప్రజలకు, వారి ఆస్తులకు రక్షణ ఇస్తుంది. గత పాలకులు ప్రజల ఆస్తులను వివాదాల్లోకి నెట్టి.. కబ్జాలు చేసేలా చట్టాలే చేశారు. వారి మద్దతుతో కొందరు దందాలు సాగించారు. ఆ తరహా అక్రమాలు చేసేవారిపై కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటుంది. ప్రజల నుంచి ఇప్పటికీ అలాంటి ఫిర్యాదులు వస్తున్నాయి' అని తెలిపారు. 'నేనే స్వయంగా జిల్లా కేంద్రాలకు వెళ్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల సమక్షంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తా. వారి బాధలు తెలుసుకొని, భరోసా ఇస్తా. తొలుత కాకినాడ, విశాఖపట్నం వెళ్తా. ఆయా ప్రాంతాల్లో బాధితులతో మాట్లాడతా. వారి ఫిర్యాదులను పరిశీలిస్తా. బాధితులు కూటమి నేతల మూలంగా ఇబ్బందిపడ్డా.. ఉపేక్షించబోం. కారకులపై చర్యలు తీసుకొంటాం' అని హెచ్చరించారు. 'కూటమి ప్రభుత్వ పాలన పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగుతుంది. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో చర్చిస్తా. నా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియ చేపట్టాలి' అని సూచించారు.

# వాన్స్ ఇటలీ పర్యటన.. మెలోనీతో చర్చలు

రోమ్: సుంకాలపై అమెరికా-ఇటలీ మధ్య జరుగుతున్న చర్చలకు రోమ్ వేదికైంది. శుక్రవారం రోమ్ చేరుకున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీతో భేటీ అయ్యారు. గురువారమే వీరిద్దరు ఒవల్ ఆఫీసులో సమావేశమయ్యారు. ఆ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మెలోనీపై ప్రశంసల వర్షం కురిపించారు. వలసలపై ఆమె తీసుకున్న కఠిన నిర్ణయాలను అభినందించారు.

# అదాన్ డిస్టిలరీస్ వెనక మిథున్‌రెడ్డి!

- * ఏపీఎస్‌బీసీఎల్ అధికారులతో పాటు మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి పాల్గొన్నారు
- * ముడుపుల సంగతి మాత్రం తెలీదు
- * రాజ్ కసిరెడ్డిది క్రిమినల్ బ్రెయిన్
- * అతని నెట్‌వర్క్‌లో అవినాష్‌రెడ్డి, చాణక్యరాజ్‌లు కీలకం
- * మద్యం కుంభకోణంపై సిట్ విచారణలో విజయసాయిరెడ్డి వెల్లడి

అమరావతి: జగన్ హయాంలో జరిగిన వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో.. భారీగా అనుచిత లబ్ధి పొందిన కంపెనీల్లో ఒకటైన అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనక రాజ్ కసిరెడ్డితో పాటు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఉన్నారని వైకాపా మాజీ నేత వి.విజయసాయిరెడ్డి బయటపెట్టారు. వ్యాపారం చేసుకుంటాం, మీ అరబిందో కంపెనీ నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించండి అని మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి (ఎస్పీవై డిస్టిలరీస్ యజమాని) ముగ్గురూ వచ్చి తనను అడిగారన్నారు. అరబిందో శరత్‌చంద్రారెడ్డికి సిఫారసు చేసి.. అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.60 కోట్లు, డీకార్ట్‌కు రూ.40 కోట్లు రుణం ఇప్పించానని వెల్లడించారు. 2019లో వైకాపా ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. నూతన మద్యం విధానానికి సంబంధించిన తొలి రెండు సమావేశాలు హైదరాబాద్, తాడేపల్లిలోని తన నివాసాల్లోనే జరిగాయని అంగీకరించారు.

మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా శుక్రవారం ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు. విజయవాడ సిట్ కార్యాలయంలోకి మధ్యాహ్నం 2 గంటలకు వెళ్లిన ఆయన సాయంత్రం 5 గంటలకు బయటకొచ్చారు. దాదాపు 3 గంటలపాటు దర్యాప్తు అధికారులు 20కి పైగా ప్రశ్నలు సంధించారు. అయితే చాలా ప్రశ్నలకు ఆయన తప్పించుకునే రీతిలో సమాధానాలిచ్చినట్లు తెలిసింది. ఈ కుంభకోణం వెనకున్న సూత్రధారులు, పాత్రధారుల వివరాలపై ప్రశ్నించగా పొడిపొడిగా జవాబులు చెప్పారు. మద్యం వ్యవహారంతో తనకెలాంటి సంబంధమూ లేదని.. ఏదైనా సరే రాజ్ కసిరెడ్డిని అడగాలంటూ దాటవేత ధోరణి ప్రదర్శించారు. విజయసాయిరెడ్డి సమాధానాల పట్ల సిట్ అసంతృప్తిగా ఉంది. మరోసారి నోటీసులిచ్చి ఆయన్ను విచారణకు పిలవనున్నట్లు సిట్ అధికారులు చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడారు.

సిట్: వైకాపా హయాంలో నూతన మద్యం విధానానికి సంబంధించి 2019 చివర్లో హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలో మీ నివాసంలో తొలి సమావేశం, తాడేపల్లిలోని మీ విల్లాలో రెండో భేటీ జరిగాయా? వాటిలో ఎవరెవరు పాల్గొన్నారు? ఏయే అంశాలపై చర్చించారు?

విజయసాయిరెడ్డి: ఈ రెండు సమావేశాలు నా నివాసంలోనే జరిగాయి. ఏపీఎస్‌బీసీఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎంపీ మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి), సజ్జల శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. నేనూ పాల్గొన్నా.

తాడేపల్లిలోని విల్లాలో జరిగిన రెండో సమావేశానికి నాటి సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి హాజరయ్యారా?

నాకు గుర్తున్నంత వరకూ వారిద్దరూ ఈ సమావేశానికి రాలేదు.

మద్యం విధానం ద్వారా ఎంత మేర, ఎలా ముడుపులు (కిక్ బ్యాక్స్) వసూలు చేయొచ్చనేదానిపై ఈ సమావేశాల్లో మీరే వివరించారంటూ సత్యప్రసాద్, వాసుదేవరెడ్డి చెప్పారు. వాటి సంగతేంటి? ఎవరి ద్వారా ఎలా వెళ్లాయి?



మా ఇంట్లో జరిగిన రెండు సమావేశాల్లోనూ కేవలం మద్యం విధానం గురించి మాత్రమే చర్చించాం. ముడుపుల (కిక్ బ్యాక్స్) గురించి నాకు తెలీదు. ఆ విషయమే చర్చకు రాలేదు.

రాజ్ కసిరెడ్డి ఆధ్వర్యంలో ముడుపులు వసూలు చేశారు కదా! ఆ మొత్తం ఎవరికి, ఎలా చేరింది?

ముడుపుల విషయమే నాకు తెలియదు. ముడుపులు తీసుకున్నారో లేదో తెలియనప్పుడు దానికెలా సమాధానం చెబుతాను.

ఎవరి సిఫార్సుతో అరబిందో సంస్థ నుంచి అదాన్ డిస్టిలరీస్, డీకార్ట్ కంపెనీకి రూ.100 కోట్లు రుణం ఇప్పించారు? నాటి ప్రభుత్వ పెద్దలా? రాజకీయ నాయకులా? అధికారులా?

'మేం వ్యాపారం చేసుకుంటాం. మీ అరబిందో కంపెనీ నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించండి' అంటూ ఎంపీ మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి ముగ్గురు కలిసొచ్చి నన్ను అడిగారు. అరబిందో శరత్‌చంద్రారెడ్డికి సిఫార్సు చేసి.. 12 శాతం వడ్డీకి అదాన్‌కు రూ.60 కోట్లు, డీకార్ట్‌కు రూ.40 కోట్లు రుణం ఇప్పించాను. వారికి అప్పు ఇప్పించాలని నాకు ఎవరు చెప్పలేదు.

ఆ రుణం వడ్డీతో తిరిగి చెల్లించారా?

12 శాతం వడ్డీతో రూ.60 కోట్లు వెనక్కి ఇచ్చేశారు. రూ.40 కోట్ల రుణానికి సంబంధించి అసలు చెల్లించారు. వడ్డీ ఇంకా ఇవ్వలేదు. దానిపై వివాదముంది.

అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఎవరు, ఎందుకు ఏర్పాటు చేశారు?

అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ రాజ్ కసిరెడ్డిది. దాని ఏర్పాటుకు రుణం మాత్రమే నేను ఇప్పించా. అతని కంపెనీలు ఆ సొమ్మును ఎలా వినియోగించుకున్నాయో, తీసుకున్న అప్పు ఎలా తిరిగి చెల్లించాయో నాకు తెలియదు. అది రాజ్ కసిరెడ్డి మాత్రమే చెప్పగలరు.

ఒడిశాలో మద్యం కొని ఆంధ్రప్రదేశ్‌కు తరలించేవారా? అది తమిళనాడులో తయారు చేసినట్లుగా రికార్డులో చూపించారా? సుంకం చెల్లించని మద్యం విక్రయాలు జరిపారా?

వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2019 అక్టోబరు, నవంబరు, డిసెంబరు 3 నెలలు మాత్రమే.. మద్యం విధానం వ్యవహారంలో నేనున్నా. ఆ తర్వాత అందులో నా జోక్యం లేదు.

రాజ్ కసిరెడ్డి పీవీ స్పిరిట్‌తో పాటు మరో రెండో కంపెనీలను సబ్‌లీజుకు తీసుకుని.. వాటిలో ఉత్పత్తి చేసిన మద్యాన్ని బెల్ట్‌షాపుల ద్వారా విక్రయించారా? సుంకం చెల్లించని మద్యాన్ని ఇలా అమ్మారా?

ఈ ప్రశ్నకు రాజ్ కసిరెడ్డే బదులివ్వాలి. నాకేమీ తెలియదు.

రాజ్ కసిరెడ్డి రూపొందించిన హవాలా నెట్‌వర్క్‌లో ఎవరెవరు కీలకం?

రాజ్ కసిరెడ్డి, ఆయన తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, అనుచరులు చాణక్యరాజ్ అలియాస్ ప్రకాశ్, కిరణ్, సుమిత్, సైఫ్ అనే వ్యక్తులతో పాటు పలువురు ఈ నెట్‌వర్క్‌లో ఉన్నారు. వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లు ఇచ్చిన వాంగ్మూలాలను బట్టి మీరు నన్ను ప్రశ్నిస్తున్నారు. వారి చెప్పింది నిజమైతే.. నేను చెప్పేదీ నిజమే.

# గంట కురిసింది.. నగరం జడిసింది

(మొదటిపేజీ తరువాయి)



అంతరాయం ఏర్పడింది. బండ్లగూడ, కంచన్‌బాగ్‌లలో 8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రెడ్‌హిల్స్ ప్రధాన రహదారిలో ట్రాన్స్‌ఫార్మర్‌పై చెట్టు కొమ్మలు విరిగిపడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాదాపు 200 కాలనీల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విరిగిన చెట్లను ట్రాఫిక్ పోలీసులు, హైడ్రాలోని డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, సిద్దిపేట జిల్లాల్లోనూ జోరువాన కురిసింది. మామిడి, వరి సాగు రైతులకు పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలీంపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో పిడుగుపడటంతో 12 మందికి గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ శివారులో నర్సింహులు అనే రైతు 14 ఎకరాలను కౌలుకు తీసుకొని వరి సాగు చేయగా వడగళ్ల వానతో తీవ్రంగా దెబ్బతింది. మనస్తాపానికి గురైన ఆయనకు గుండెపోటు రావడంతో మొదట నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి, తరువాత హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చేగుంట మండలంలో 44వ జాతీయ రహదారి పక్కన ఆరబెట్టిన ధాన్యం పెద్దఎత్తున మురుగుకాలువలోకి కొట్టుకుపోయింది.

**నేడు.. రేపు ఓ మోస్తరు వర్షా లు**

శని, ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. మధ్య మహారాష్ట్ర నుంచి కర్ణాటక, రాయలసీమల మీదుగా ఒక ద్రోణి కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

# ప్రజలు భారీగా తరలి వస్తారు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎర్రవెల్లిలోని తన నివాసంలో నేతలతో సభ ఏర్పాట్లపై సమీక్షించారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సభా వేదికను నిర్ణయించారు. నేలపై ఎనిమిది అడుగుల ఎత్తులో ఉత్తర ముఖంగా వేదిక ఉంటుంది. 78 అడుగుల వెడల్పు, 120 అడుగుల పొడవుతో వేదికను తీర్చిదిద్దనున్నారు. వేదికపై సుమారు 400 మందికిపైగా నేతలు ఆసీనులయ్యేలా సిద్ధం చేయనున్నారు. సభాస్థలి 159 ఎకరాల్లో ఉండాలని నిర్ణయించారు. "బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, కార్యకర్తలు తరలివస్తారు. వారి రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడొద్దు. ముఖ్యంగా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలి. వాహనాలు సులువుగా ప్రధాన రహదారి మీదికి చేరుకునేలా... రహదారి మీద నుంచి కిందకు దిగేలా.. ప్రత్యేక ర్యాంప్‌లను నిర్మించాలి. సభ పూర్తికాగానే గంట సమయం లోపే ట్రాఫిక్ క్లియర్ అయ్యేలా ఏర్పాట్లు ఉండాలి. ఎండాకాలం కావడంతో ప్రజలు దాహార్తితో ఉంటారు. వారికి మంచినీళ్లు, మజ్జిగ తగినంతగా అందించాలి. 10 లక్షల అర లీటరు నీళ్ల బాటిళ్లు, 10 లక్షలకు పైగా మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలి. బహిరంగ సభకు వచ్చే మార్గంలో సుమారు 3,000 ప్రాంతాల్లో మజ్జిగ, మంచినీళ్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలి. ఎవరికైనా అనుకోని అనారోగ్య సమస్య ఏర్పడితే... వైద్య సేవలు అందించడానికి వీలుగా కనీసం 12చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను అందుబాటులో ఉంచాలి" అని కేసీఆర్ సూచించారు. మహిళలకు పార్టీలో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని, మహిళ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా రజతోత్సవ సభ తర్వాత కార్యక్రమాలు చేపడతామని కేసీఆర్ వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఒడితెల సతీశ్‌కుమార్, చంద్రావతి, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, మహిళా నేతలు పాల్గొన్నారు.

# గ్రామానికో రెవెన్యూ ఖాతా

(మొదటిపేజీ తరువాయి)

గ్రామంలోని అన్ని రకాల భూముల వివరాలు ఒకేచోట పదిలం కానున్నాయి. గ్రామ ఖాతాను నిర్వహించేందుకు వచ్చే నెలలో గ్రామ పరిపాలన అధికారుల (జీపీవో)ను ప్రభుత్వం నియమించనుంది. 2014కు పూర్వం గ్రామాల్లో రెవెన్యూశాఖ ఏటా జమాబందీ నిర్వహించేది. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖల సిబ్బంది ఏడాదికోమారు గ్రామంలోని వ్యవసాయ భూముల వివరాలను, ఆ ఏడాది చోటు చేసుకున్న అన్ని రకాల మార్పులు, చేర్పులను ఇందులో నమోదు చేసేవారు. వీఆర్వో, వీఆర్ఏలు నమోదు చేసిన మార్పులను పహాణీల్లోని సమాచారంతో పోల్చి తహసీల్దారు కార్యాలయానికి నివేదించేవారు. ఆ సమాచారాన్ని రెవెన్యూ మాతృ రికార్డు 1బిలో నమోదు చేసేవారు. 2014 తరువాత జమాబందీ, పహాణీ నమోదు తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి.

**ఆన్‌లైన్‌లోనూ.. దస్త్రాల్లోనూ**

కొత్త చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకు వీలు కల్పించింది. దీని ప్రకారం గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్‌లను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఆర్వోఆర్‌లోని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయనున్నారు. సాగు భూముల రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్‌లైన్ గ్రామ రికార్డుల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ వివరాలన్నింటినీ ఏటా డిసెంబరు 31న ముద్రిస్తారు. దీనివల్ల ఆన్‌లైన్‌లోనే కాకుండా ముద్రిత దస్త్రాలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.

**చెరువులు మాయం కాకుండా**

రాష్ట్రంలో చెరువులు, కుంటలకు చెందిన భూములు పెద్దఎత్తున మాయమవుతున్నాయి. ఈ కబ్జాలను కట్టడి చేయడానికి ఏటా ఒక రిజిస్టర్‌ను నిర్వహిస్తారు. విస్తీర్ణం, ఎఫ్టీఎల్, బఫర్‌జోన్ ప్రాంతాలు, ఆయకట్టు, సాగునీటి కాలువలు, చెరువులు లేదా కుంటలోకి నీటిని తెచ్చే పాటు కాలువల వివరాలనూ నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లోనూ ఈ వివరాలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల కబ్జా జరిగితే పాత రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

# చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్టు -మరొకరు పరార్

* **ట్రాక్టర్, ఖాజా కుట్టు మిషన్ స్వాధీనం**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: జల్సాలకు అలవాటు పడి దొంగతనానికి పాల్పడ్డ ముగ్గురు దొంగలను ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు. మండలంలోని శుభోదం మండల సమాఖ్య సంఘం నుంచి ఒక ట్రాక్టర్, ఖాజా కుట్టు మిషన్‌ను దొంగిలించిన కేసులో ముస్తాబాద్‌కు చెందిన మహ్మద్ షాదుల్లా, దావిరెడ్డి నరేందర్ రెడ్డి, సిద్దిపేటకు చెందిన మహ్మద్ సమీర్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలో శుభోదం మండల సమాఖ్య సంఘం నుంచి ఒక ట్రాక్టర్, ఖాజా కుట్టు మిషన్ దొంగిలించబడ్డాయని సంఘం అధ్యక్షురాలు అల్వాల దేవిక ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టామని, దొంగలను కాల్ డాటా, టవర్ డంప్స్ ఆధారంగా గుర్తించి, నమ్మదగిన సమాచారం మేరకు వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ట్రాక్టర్, కుట్టు మిషన్‌ను స్వాధీనం చేసుకున్న, వాటి విలువ రూ.3,50,000 లుంటుందని తెలిపారు. వారు దొంగతనం చేసేందుకు ఉపయోగించచిన




సెల్‌ఫోన్‌లు, ఒక మోటార్ సైకిల్, ఇండికా కారును సీజ్ చేశామని, జల్సాలకు అలవాటు పడి దొంగతనం చేసి, వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేందుకు పోలీసుల విచారణలో నిందితులు ఒప్పుకున్నారని తెలిపారు. వీరికి సహకరించిన మరో వ్యక్తి మల్లేశం పరారీలో ఉన్నాడని, వీరిని జైలుకు పంపామని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్, హెడ్ కానిస్టేబుల్ బాలనర్సయ్య, కానిస్టేబుల్ రాజశేఖర్, ఖాసీంలను సిఐ ఈ సందర్భంగా అభినందించారు.

## పంచాయతీ స్థలంలో చేతి వృత్తుల వారికి షాపులు కట్టించి ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

* **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు, పందురి వీరబాబు డిమాండ్**



దమ్మపేట, ప్రజాస్ఫూర్తి : దమ్మపేట గ్రామపంచాయతీ లోని ప్రధాన రహదారి పక్కన ఉన్న సంతపాకల స్థలం ఎంతో విలువైనది. ఆ స్థలం గతంలో చేతి వృత్తుల వారికి దుకాణాలు కట్టి సంబంధిత అధికారులు చేతి వృత్తి వారిని గుర్తించి వారికే ఆ దుకాణాలను అద్దెకి ఇస్తామని ఇప్పుడు మాటతప్పారు. ఇప్పుడు ఆ స్థలములో ఏదో రెండు బాత్ రూములు కట్టి చేతులు దులుపుకోవడం సరి కాదు, చేతి వృత్తుల వారికి దుకాణాలు కట్టించి అద్దెకి ఇవ్వాలి. అలా వచ్చిన దుకాణాల అద్ది పంచాయతీ అవసరాల నిమిత్తం ఉపయోగ పడేలా చేయాలి. మీరు అలా చేయని యెడల, ప్రజలే అడ్డుకోవాల్సిన దుస్థితి వస్తుంది. గ్రామపంచాయతీ సంబంధిత అధికారులు ఎవరైతే ఉన్నారో పంచాయతీ స్థలములో దుకాణాలు కట్టించి చేతివృత్తుల వారికి అద్దెకి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పందూరి వీరబాబు అన్నారు. చేతి వృత్తుల వారికి కాకుండా మరేదో చేయాలనుకుంటే మా పార్టీ ఆ స్థలములోనే గుడారాలు వేస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పందూరి వీరబాబు డిమాండ్ చేశారు.

## సారు... ఇదేమి తీరు..




* **వనమా పార్కుకు తాళం..**
* **పార్కుకు వచ్చి ఇబ్బందులు పడుతున్న చిన్నారులు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం 6వ వార్డులోని నెహ్రూ బస్తీలో 2023 లో పట్టణ ప్రగతి నిధులు రూ. 20 లక్షల వ్యయంతో వనమా పార్కును నిర్మాణం చేపట్టి ప్రారంభించిన విషయం తెలిసిందే. నాటి నుండి నేటి వరకు ఈ పార్కుకు తాళం వేసి ఉంటుందని స్థానికులు తెలిపారు. అధికారులు వస్తున్నారంటే తాళం తీసి పెడతారు..వారు వెళ్ళిన తర్వాత తాళం వేసి ఆ పార్కు వైపు కన్నెత్తి చూసేవారు ఉండరని స్థానికులు పేర్కొంటున్నారు.. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టింది తాళం వేసి ఉంచడానికి స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ లకు వేసవి సెలవులు ఇవ్వడం తో పిల్లలు ఆటలాడుకోవడానికి దగ్గర్లో పార్కు వెళుతుంటారు. కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పిల్లలు ఆడుకోవాల్సిన పార్కులు తాళాలు వేసి దర్శనమిస్తున్నాయి. రామవరం లోని వనమా పార్క్ వచ్చిన పిల్లలకు కష్టాలు తప్పడం లేదు.. పార్కు తాళం వేసి ఉండడంతో చేసేది ఏమీ లేక ఆ పార్కులో ఆటలాడుకోవడానికి ఇనుప చూవ్వల మధ్యల నుంచి వెళ్లి ఆ పార్కులోకి వెళ్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే పిల్లల ప్రాణాలకే ప్రమాదం.. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ పార్కు తాళం తీసి పిల్లలు ఆడుకోవడానికి అందుబాటులో తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా చీకటి పడితే అంతా అందాకారమే.. ఈ పార్కులో లైట్ల ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

* **నెహ్రూ బస్తి లో వనమాపార్క్ ఏమిటి..?**

ఈ బస్తిని నెహ్రూ బస్తి అని పిలుస్తారు.. ఇక్కడ నెహ్రూ విగ్రహం ఉన్నప్పటికీ పార్క్ నిర్మాణం చేపట్టి నెహ్రూ పేరు పెట్టకుండా వనమా పేరు పెట్టడం ఏమిటి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇటీవల పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే కూనంనేని ఈ పార్క్ పేరును నెహ్రూ పార్కు పెట్టాలని ఎమ్మెల్యేను కోరినట్లుగా తెలిపారు.

## వివాద భూమిలో విద్యుత్ అధికారుల పనులు

* **అడ్డుకున్న గ్రామస్తులు**
* **సెట్ బ్యాక్ లేకుండానే స్తంభాలు వేసిన సిబ్బంది**



జిన్నారం, ప్రజాస్ఫూర్తి 18: జిన్నారంలో గత కొంతకాలంగా శివాలయం గుట్ట, సర్వే నెంబర్ 58భూమి వివాదం కొనసాగుతుంది. ప్రైవేటు వ్యక్తులు కోర్టుకు సైతం వెళ్లారు. గ్రామస్తులు సైతం సర్వే నంబర్ ఒకటి,శివాలయం భూమి విషయంలో కోర్టుకు వెళ్ళారు. కాగా విద్యుత్ అధికారులు ఈ వివాస్పద భూమిలో ప్రైవేట్ వ్యక్తుల అనుకూలంగా విద్యుత్ స్తంభాలు తొలగించడం వివాదాస్పదంగా మారింది. శివాలయం,సర్వే నుంబర్ ఒకటి భూమిలో వున్న విద్యుత్ స్టాంబాలను ఎందుకు తీస్తున్నారని పలువురు గ్రామస్తులు నిలదీశారు. ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. తాహిల్దార్ వివాదాన్ని పరిష్కరించాలని కోరినా ఇంతవరకు పరిష్కారం చేయడం లేదని మండి పడ్డారు.

## ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు అందించడం హర్షణీయం

* **కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్ధిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మిషాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్‌ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి.. మద్దతు ధర పొందాలి



- **వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**
- **డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మి.. ప్రభుత్వ మద్దతు ధర పొందాలని నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని గుండ్ల బావి, అంకిరెడ్డిగూడెం, పంతంగి, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ అధ్యక్షుడు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బ వెంకటయ్యలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధర రూ.2320లతో పాటు బోనస్ రూ.500లు ప్రభుత్వం నుంచి పొందాలన్నారు. మండలంలోని ఎస్ లింగోటం గ్రామంలో నూతనంగా సొసైటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి బొకేను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిక్రిష్ణ, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ సురేష్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, వ్యవసాయ



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బాతరాజు సత్యం, ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్, సుర్వి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, షాదీ ఖానా చైర్మన్ కరీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్, ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్, ఢిల్లీ మాధవరెడ్డి, అర్థ వెంకట్ రెడ్డి, కొత్త పర్వతాలు, చీర్క అంజిరెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, జాల మల్లేష్, సుర్వి సత్తయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, గుత్త శ్రీధర్ రెడ్డి, ఏఈవోలు వెన్నెల, ఉమామహేశ్వరి, కార్యదర్శి వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

* **కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు భవనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హాంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాండ్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# వడగండ్లు... కడగండ్లు



* **అపార నష్టం తెచ్చిపెట్టిన అకాల వర్షం**
* **మండలంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం**
* **నెలరాలిన వడ్లు, మామిడి కాయలు**
* **రైతన్న కంట కన్నీరు**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:వడగళ్ల వాన... కడగండ్లను మిగిల్చింది. ముస్తాబాద్ మండలంలో శుక్రవారం భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. మండలంలో ఒక్కసారి భారీ ఈదురు గాలులు వీచి, ఆపై మేఘావృతమై వడగళ్ల వాన పడిది. ఈదురుగాలులు బలంగా వీయడంతో మండలంలో కోత దశలో ఉన్న వడ్లు, మామిడి కాయలు నెలరాలాయి. అంతేగాకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు ఆరబోసిన ధాన్యం కూడా తడిసి ముద్దయ్యింది. అకాల వర్షం రావడంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతన్న పడ్డ అవస్థ అంతా ఇంతా కాదు. ఈ అకాల వడగళ్ల వాన అపార నష్టాన్ని తెచ్చిపెట్టింది. నష్టపోయిన రైతన్న లబోదిబోమంటున్నాడు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు రైతన్న కంట కన్నీరు పెట్టిస్తుంది. నష్టపోయిన తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతన్న కోరుతున్నాడు. ముస్తాబాద్, మద్దికుంట, తెర్లుమద్ది, పోతుగల్‌తోపాటు మరికొన్ని గ్రామాల్లో ఈదురుగాలుల బీభత్సానికి విద్యుత్ స్తంభాలు నెలకొరిగి, విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. పలు గ్రామాల్లో వృక్షాలు, చెట్లు సైతం నెలకూలాయి. విద్యుత్ స్తంభాలు నెలకొరగడంతో కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్ కాటేపల్లి నవీన్ గౌడ్ లకు ఘన సన్మానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన విషయం విధితమే. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ కాటేపల్లి నవీన్ గౌడ్ ల మసీదుగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పల్సం సాయికుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన పదవులు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఘన సన్మానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, 14వ వార్డు నుంచి డైరెక్టర్ గా ఎన్నికైన పబ్బు శ్రీకాంత్ గౌడ్ లను 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## నష్ట పరిహారం మంజూరు పట్ల రైతుల హర్షం

- **ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: దండు మల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 758లోని 322మంది గ్రామ రైతులకు సంబందించిన నష్టపరిహారం సమస్య గత 7సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉంది. పెండింగ్ లో ఉన్న నష్టపరిహారం సమస్యను పరిష్కరించి, రూ.2,73,63,451లను మంజూరు చేయించడం పట్ల రైతులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. నష్టపరిహారం మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మునుకుంట్ల రాజు గౌడ్, రామలింగేశ్వర స్వామి చైర్మన్ మల్కాజ్ గిరి బాబు, రామస్వామి లచ్చి రెడ్డి, అత్తాపురం భూపాల్ రెడ్డి, మహ్మద్ గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



**గుడ్ ఫ్రెడే సందర్బంగా ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడ లోని జెరూసలేం ప్రేయర్ చర్చ్ లో పోస్టర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.**

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) :

## కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలి: ప్రధానికి కేటీఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్: ప్రధాని నరేంద్రమోదీకి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదన్నారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. "కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం



కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి'' అని కేటీఆర్ కోరారు.

## టీజీ ఈఏపీసెట్.. 22 నుంచి అందుబాటులోకి ఇంజినీరింగ్ హాల్‌టికెట్లు

హైదరాబాద్: ఈ నెల 29 నుంచి మే 4 వరకు తెలంగాణ ఈఏపీ సెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబోమని ఉన్నత విద్యామండలి అధికారులు తెలిపారు. ఈఏపీసెట్ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. "ఈనెల 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష జరుగుతుంది. మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ పరీక్ష నిర్వహిస్తాం. రోజూ రెండు సెషన్లలో ఇవి జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో దీనికోసం ఏర్పాట్లు చేస్తున్నాం. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,19,420 మంది.. అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షకు 86,101 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అగ్రికల్చర్, ఫార్మా విద్యార్థులు రేపటి నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈనెల 22 నుంచి ఇంజినీరింగ్ విభాగం హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పిస్తున్నాం'' అని తెలిపారు.




## రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడతారు?: మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్: భాజపా నేతలు ఇంకె న్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భాజపా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. భాజపాకి అభివృద్ధి పట్టదు. మతం పేరుతో చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. మూసీ పునరుజ్జీవం విషయంలో భాజపాకి స్పష్టత లేదు. భాజపా నేతలకు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే సోయి లేదు. మెట్రో విస్తీర్ణంలో హైదరాబాద్ రెండో స్థానం నుంచి తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో రెండో దశకు కేంద్రం అనుమతి, నిధులు తీసుకురావాలనే ఆలోచన లేదు''అని మహేశ్‌గౌడ్ విమర్శించారు.

# వారిద్దరూ నిజమైన నేషనల్ హీరోలు.. ఔరంగజేబు కాదు: రాజ్‌నాథ్ సింగ్

ఛత్రపతి శంభాజీనగర్: మేవాడ్ పాలకుడు మహారాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఇద్దరూ నిజమైన జాతీయ హీరోలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. అంతేగానీ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాదన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు చేసిన మహా రాణాప్రతాప్ విగ్రహాన్ని సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ధైర్యం, దేశభక్తికి మహారాణా ప్రతాప్ ప్రతిరూపమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ నుంచే ప్రేరణ పొందారని తెలిపారు. భారత స్వాతంత్ర్యానంతరం చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీ మహారాజ్‌కు తగినంత గుర్తింపు ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా



విమర్శించారు. ఔరంగజేబును మాత్రం ప్రశంసించారని పేర్కొన్నారు. ఔరంగజేబును హీరోగా భావించేవారు అతడి క్రూరత్వం, ఛాందసవాదంపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన పుస్తకం చదివాలని సూచించారు. మహారాణా ప్రతాప్ తన ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. అక్బర్ ఆధిపత్యాన్ని సవాల్ చేశారని.. అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి తన ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆదివాసీలు, ముస్లింలు ఆయన సైన్యంలో భాగంగా ఉండేవారని.. హకీం ఖాన్ సూరి మొఘలులతో పోరాడి హల్దిఘాటీ యుద్ధంలో తన ప్రాణాలను సైతం త్యాగం చేశారన్నారు.

## బెంగాల్‌లో ఆందోళనలపై బంగ్లా వ్యాఖ్యలు.. తోసిపుచ్చిన భారత్

వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనలకు దిగిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలపై బంగ్లాదేశ్‌కు చెందిన ఒక అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత విదేశాంగ శాఖ స్పందించింది. అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడానికి బదులు బంగ్లా తమ దేశంలోని మైనార్టీల హక్కులను కాపాడటంపై దృష్టి సారించాలని విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హితవు పలికారు. విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈవిధంగా బదులిచ్చారు. బెంగాల్‌లోని పరిస్థితులపై బంగ్లాదేశ్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం ఇటీవల మాట్లాడారు. భారత్‌లోని మైనారిటీలను రక్షించేందుకు అక్కడి కేంద్రంతో పాటు పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపైన తాజాగా జైస్వాల్ స్పందిస్తూ.. 'పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఘటనలకు సంబంధించి బంగ్లా అధికారులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. వారి వ్యాఖ్యలు అర్థరహితమైనవి. ఆ దేశంలోని మైనారిటీలపై జరుగుతున్న హింస గురించి భారత్ తన ఆందోళనను తెలుపుతోంది. ఈక్రమంలో వారు తిరిగి మాపై ఇలాంటి నిందలు వేయడం మానుకోవాలి. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి బదులు వారు తమ సొంత దేశంలో మైనారిటీల



హక్కులను కాపాడటంపై దృష్టిసారిస్తే మంచిది' అని పేర్కొన్నారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హూగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈక్రమంలోనే ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పుపెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసం చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని, వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## కర్ణాటకలో రోహిత్ వేముల చట్టం చేయాలి : రాహుల్ గాంధీ

దిల్లీ: విద్యావ్యవస్థలో నేటికీ బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి.. అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగ రూప కర్త అంబేడ్కర్ జీవితంలో ఎదుర్కొన్న కుల వివక్ష గురించి ఈ లేఖలో రాసుకొచ్చారు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేడ్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు. 2016 జనవరి 17న హెచ్‌సీయూ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు. యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాల వేధింపుల కారణంగానే రోహిత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని దళిత సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమించాయి. విద్యాసంస్థల్లో దళిత విద్యార్థుల



హక్కుల పరిరక్షణ కోసం రోహిత్ చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. అతడు ఆత్మహత్య చేసుకున్న ఎనిమిదేళ్ల తర్వాత మృతుడి తల్లి విజ్ఞప్తి మేరకు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసుపై పునర్విచారణ ప్రారంభించింది.

## దిల్లీ పరిపాలనకు తమిళనాడు తలొగ్గదు : స్టాలిన్

తమిళనాడులో 2026లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. దిల్లీ పరిపాలనకు లొంగని ప్రత్యేకత తమిళనాడుకు ఉందని.. భాషా వివాదం నేపథ్యంలో ఇప్పటికే ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఇక్కడ కుదరదని వ్యాఖ్యానించారు. 2026 ఎన్నికల్లో కూడా తమ పార్టీనే అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడుకు నీట్ నుంచి మినహాయింపు ఇస్తామని.. త్రిభాషా సూత్రాన్ని అమలు చేయబోమని అమిత్ షా హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ (పార్లమెంటరీ ఎన్నికల్లో)తో సీట్లను తగ్గించమని చెప్పగలరా అని నిలదీశారు. ఇటీవల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ప్రజలను కించపరిచేలా మాట్లాడారని.. అమిత్‌షా సైతం అదే విధమైన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారమే



కేంద్రం, రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని.. ఎవరూ ఎవరికి సబార్డినేట్ కాదని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పేర్కొన్నారని పునరుద్ఘాటించారు. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేయనుంది. 2026లో తమిళనాట అధికారంలోకి వస్తామని భాజపా అగ్రనేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా.. జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ మొదలైన విషయాలపై తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో తీవ్రంగా తలపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం.. కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై విస్తృతంగా పోరాటం చేస్తోంది. దీని కోసం ఇటీవల ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాల స్వయం సాధికారత కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రాల చట్టబద్ధ హక్కులను పరిరక్షించడంతోపాటు కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచడమే ఈ కమిటీ లక్ష్యమని స్టాలిన్ వివరించారు.

## యూఎస్‌లో అత్యధికంగా భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు: కాంగ్రెస్



దిల్లీ: అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణకొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియజేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

## ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ ఫోన్ కాల్

దిల్లీ: టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్



కృతనిశ్చయంతో ఉంది'' అని మోదీ రాసుకొచ్చారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూం ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిత్తల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్‌గోయల్ ఇటీవల సమావేశమయ్యారు.

# మణిపూర్‌లో సినిమాల ఊరు



**సినిమాలంటే ఇంగ్లిష్, హిందీ, తెలుగు లాంటి కొన్ని భాషలే గుర్తుకువస్తాయి. కానీ, ఈశాన్య భారతదేశంలోని మణిపూర్ పేరు ఎవ్వరికీ స్ఫురించదు. ఆ రాష్ట్రంలోని ఉఖ్రుల్ జిల్లా రింగుయి కొండ ప్రాంతాన్ని 'బాలీవుడ్ ఆఫ్ ఉఖ్రుల్' అని పిలుస్తారు. సినిమాలంటే ప్రాణమిచ్చే రింగుయి గ్రామస్తులు ముప్పై అయిదేండ్ల కింద తమ తొలి చిత్రం నిర్మించారు. అప్పటినుంచి ఇప్పటివరకు స్థానిక తాంగ్‌ఖుల్ నాగా భాషలో 50కి పైగా సినిమాలు నిర్మించడం విశేషం. నాగా తెగకు చెందిన రింగుయి గ్రామ జనాభా దాదాపు నాలుగు వేలు. వారి సినిమా ప్రయాణం 1989లో మొదలైంది. 1990లో 'నవుయి తుయింగాషిత్' పేరుతో తొలి చిత్ర నిర్మాణానికి సంకల్పించారు. ఆర్థిక వనరులు లేకపోవడంతో ఈ సినిమాలో నటించిన వాళ్లే తలా రెండు వందల**

అందుబాటులో ఉన్న వనరులతోనే నిర్మాణం పూర్తిచేశారు. ఈ ప్రయత్నంలో సినిమా నిర్మాతలు, నటులకు హేళనలు ఎదురయ్యాయి. చిత్రీకరణకు తగిన కెమెరా కోసం ఈ సినిమా దర్శకుడు, నిర్మాత అఫంగ్ అహుమ్, నటుడు అనం అహుం మణిపూర్ రాజధాని ఇంఫాల్ వెళ్లారు. అక్కడినుంచి ఓ ఫొటోగ్రాఫర్‌ను సాయంగా తెచ్చుకుని సినిమా పూర్తిచేశారు. అలా 1990 మార్చిలో పరిమిత వనరులతోనే 'నవుయి తుయింగాషిత్' నిర్మాణం పూర్తి చేసుకుని విడుదలైంది. మంచి విజయం సాధించింది. దీని స్ఫూర్తిగా మరిన్ని చిత్రాలు రూపుదిద్దుకున్నాయి.

1992లో ఆల్ మణిపూర్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డులు గెలుచుకున్న 'మై లాస్ట్ డేస్ ఎట్ ఉఖ్రుల్', ఆ తర్వాత కాలంలో వచ్చిన 'రంచో రమ్రిన్', 'ఖిపవుయి ఖయోన్', 'సంఖోక్' లాంటి సినిమాలు చెప్పుకోదగ్గవి. సంఖోక్ అయితే దక్షిణ కొరియాలో జరిగిన 'బుసాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024'లో మణిపూర్ తరపున ప్రాతినిధ్యం వహించింది. ఇంతలో ఇంటర్నెట్, సోషల్ మీడియా రావడంతో ఉఖ్రుల్‌లో సినిమా హాళ్లు ఒక్కొక్కటిగా మూతపడటం మొదలైంది. ఆన్‌లైన్‌లో తాంగ్‌ఖుల్ భాషా సినిమాలు చూడటం మాత్రం ఆగిపోలేదు. మణిపూర్ ప్రభుత్వం కూడా సినిమా రంగానికి రింగుయి సేవలను గుర్తించింది. 2019లో ఆ గ్రామంలో ఓ ఫిల్మ్ సెంటర్ స్థాపనకు పునాది వేసింది. రింగుయి స్ఫూర్తిగా ప్రతీ భారతీయ గ్రామం కూడా ఏదో ఒక రంగంలో తమకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకోవాలి.

## పెంపకం మేలే చేస్తుంది...



ఇద్దరు పిల్లల్ని పెంచేసరికి తల్లిదండ్రులు ఎక్కడలేని ఆపసోపాలూ పడిపోతుంటారు. 'అమ్మో పిల్లల్ని పెంచడం మామూలు విషయం కాదు... అంతకు మించిన టెన్షన్ మరొకటి లేదు' అంటూ స్టేట్‌మెంట్లూ ఇచ్చేస్తారు. నిజంగానే పిల్లల్ని పెంచడం అమ్మానాన్నల్లో అంత ఒత్తిడిని పెంచుతుందా అనే విషయమై యేల్ యూనివర్సిటీ సుమారు నలభైవేలమందిపైన పరిశోధన చేసింది. ఇందులో తేలిందేమిటంటే... అందరూ అనుకున్నట్టుగా పిల్లలని పెంచడం అనేది తల్లిదండ్రుల్లో ఎటువంటి ఒత్తిడినీ పెంచదు సరికదా, వాళ్ల మెదడు వృద్ధాప్యం బారిన పడకుండా చురుగ్గా ఉండేందుకు తోడ్పడుతుందట. ఇందుకోసం ఎంపిక చేసుకున్న తల్లిదండ్రుల న్యూరో ఇమేజింగ్ డేటాని తీసుకుని పరిశీలించినప్పుడు... ఒక సంతానం ఉన్న తల్లిదండ్రులతో పోలిస్తే ఇద్దరూ అంతకన్నా ఎక్కువ పిల్లలున్న వారి మెదడులోని కొన్ని కీలకమైన భాగాలు మరింత చురుగ్గా పనిచేయడం గమనించారు. నిజానికి పిల్లలు పుట్టిన కొత్తల్లో తల్లుల్లో మతిమరపు లక్షణాలు కనిపిస్తాయి. దీన్నే 'మమ్మీ బ్రెయిన్' అంటారు. అయితే ఈ పరిస్థితి తాత్కాలికమే అనీ, ఆ తర్వాత పిల్లలు పెరిగేకొద్దీ ఆ సమస్యలన్నీ తగ్గిపోవడంతోపాటూ మెదడు చురుగ్గా మారుతుందనీ ఈ పరిశోధన చెబుతోంది.



## ఒక్కరోజు నిద్ర తగ్గినా...

'ఒక్కరోజు నిద్రపోకపోతే ఏమవుతుంది?'... చాలామంది నిద్రని ఇలాగే తేలిగ్గా తీసుకుంటారు. శారీరక ఆరోగ్యం బాగుండాలంటే చక్కని ఆహార నియమాలు పాటిస్తూ, మంచి వ్యాయామం చేస్తే చాలనుకుంటారు... కానీ వీటితోపాటూ మంచి నిద్రకూడా ముఖ్యమేనంటోంది పరిశోధన. కువైట్‌లోని డాస్‌మేన్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ విశ్రాంతికీ, దీర్ఘకాలిక వ్యాధులకూ ఉండే సంబంధంపైన పరిశోధన చేసింది. మనం నిద్ర పోకుండా ఉన్నప్పుడు మెదడు మనం ఒత్తిడిలో ఉన్నామేమో అనుకుంటుంది. దాన్ని తగ్గించడానికి కార్టిసాల్ అనే హార్మోన్‌ని మామూలు కన్నా ఎక్కువగా విడుదల చేస్తుంది. ఇలా 'ఒక్కరోజే కదా' అని సర్దిచెప్పుకుంటూ మనం పదేపదే నిద్రకు దూరమవుతూ ఉన్నప్పుడు శరీరంలో కార్టిసాల్ ఎక్కువగా జమవుతూ చివరికి శరీరంలో కొన్ని వాపులకి కారణం అవుతుంది. మరోపక్క నిద్రలేమితో కణాలు శక్తిని కోల్పోయి... ఇన్‌ఫెక్షన్లతో పోరాడే గుణాన్ని కోల్పోతాయి. దాంతో వ్యాధినిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ మొత్తం పరిస్థితిని చక్కదిద్దడానికి శరీరం మోనోకైట్స్ అనే వ్యాధినిరోధక కణాలని విడుదల చేస్తుంది. ఈ పరిస్థితీ పదేపదే కొనసాగితే శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతూ వచ్చి ఊబకాయం, గుండెజబ్బులతోపాటూ ఇతర దీర్ఘకాలిక సమస్యలు రావొచ్చట. అందుకే పని ఒత్తిడీ, వారాంతం పార్టీలు అనే సాకులు చెప్పకుండా తగినంత విశ్రాంతి తీసుకోవడం అవసరం అంటుందీ పరిశోధన.



## ఒకేచోట కూర్చోవద్దు...

ప్రసవం అయ్యాక బాలింతల్లో అనేక సమస్యలు తలెత్తుతాయి. బరువు పెరుగుతారు... సరిగా నిద్ర ఉండదు. తరచూ కోపం, చిరాకు వంటివాటికి లోనవుతారు. అనుక్షణం పసిపిల్లల్ని కనిపెట్టుకుని ఉండటమే తప్ప, తమ గురించి పట్టించుకునే తీరిక ఉండదు. కొందరిలో గుండెజబ్బులూ, డయాబెటిస్ వంటివీ రావొచ్చు. వీటన్నింటితో వాళ్ళు డిప్రెషన్‌కి గురయ్యే ప్రమాదం ఉంది. పరిస్థితి అంతవరకూ వెళ్లకూడదంటే... ప్రసవం అయిన తొలిమూడు నెలలూ బాలింతలు చురుగ్గా ఉండటం చాలా అవసరమని అంటోంది బ్రిటిష్ కొలంబియా యూనివర్సిటీ, కెనడియన్ సొసైటీ ఫర్ ఎక్సర్‌సైజ్ సైకాలజీ సంస్థలు చేసిన అధ్యయనం. బాలింతలు తొలిమూడు నెలలు తప్పనిసరిగా నడవడం, వీలుంటే సైక్లింగ్, ఇతర తేలికపాటి వ్యాయామాలకి రెండుగంటల సమయం కేటాయిస్తే తీవ్ర భావోద్వేగాలకి దూరంగా ఉండటమే కాదు... శారీరకంగా పూర్వపు స్థితికి రావడం తేలిక అవుతుందని పరిశోధకులు అంటున్నారు. సాధారణ వ్యాయామాలతోపాటు కటి కండరాలకు సంబంధించిన పెల్విక్ ఎక్సర్‌సైజులు చేయడం, సరైన సమయానికి నిద్రపోవడం కూడా ముఖ్యమేనట.

## ఇన్ఫీ నారాయణమూర్తి మనవడికి రూ.3.3 కోట్ల డివిడెండ్




**న్యూఢిల్లీ:** ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి మరోమారు హెడ్‌లైన్స్‌లో నిలిచారు. అందుకు కారణం ఆయన 17 నెలల మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి డివిడెండ్ రూపంలో రూ.3.3 కోట్లు అందుకోవడమే. దేశీయ అగ్రగామని ఐటీ సంస్థల్లో ఒకటైన ఇన్ఫోసిస్ 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దీంతో నారాయణమూర్తి మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి రూ.3.3 కోట్లు అందుకోనున్నాడు. చిన్న వయసులోనే ఏకాగ్రహ్‌కు రూ.కోట్లలో ఆదాయం లభించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఏకాగ్రహ్ రోహన్‌మూర్తి నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే రూ.240 కోట్ల (అప్పటి విలువ) విలువైన షేర్లను నారాయణమూర్తి బహుమతిగా రాసిచ్చారు. రోహన్ మూర్తికి 15లక్షల ఇన్ఫోసిస్ షేర్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇది కంపెనీలో మొత్తం విలువలో షేర్లు 0.04శాతం. తాతా గిఫ్ట్‌తో యంగ్ మిలియనీర్‌గా ఏకాగ్రహ్ అవతరించాడు. ఇక ఈ షేర్లకు గతేడాది రూ.7.35 కోట్ల డివిడెండ్ అందుకున్నాడు. ఈ ఏడాది రూ.3.3 కోట్లు అందుకోబోతున్నాడు. దీంతో ఇప్పటి వరకూ ఈ షేర్ల ద్వారా డివిడెండ్ రూపంలో ఈ చిన్నారి మొత్తం రూ. 10.65 కోట్లు సంపాదించాడు. ఏకాగ్రహ్ నవంబర్ 2023లో నారాయణమూర్తి సుధామూర్తి దంపతుల కుమారుడు రోహన్‌మూర్తి, అపర్ణామూర్తికి జన్మించాడు. నారాయణమూర్తి-సుధామూర్తి దంపతులకు ఆయన మూడో మనవడు. అక్షతామూర్తి-యూకే ప్రధాని రిషి సునాక్ దంపతుల ఇద్దరు కుమార్తెలకు కూడా వీరే గ్రాండ్ పేరెంట్స్.

## మొదటి నెలలోనే రికార్డు సృష్టించిన భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు



**న్యూఢిల్లీ:** భారత రైల్వేలు ఎల్లప్పుడూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీకి వెన్నెముకగా ఉన్నాయి. ప్రయాణికులను చేరవేయడంతో, సుదూరాలకు వస్తువుల తరలింపును సులభతరం చేయడంలో ఇది ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తోంది. ఒక్కసారి మన రైల్వే గనక ఆగితే.. టోటల్ భారత దేశమే స్తంభించిపోతుంది. అంతటి శక్తివంతమైన వ్యవస్థ మన రైల్వే వ్యవస్థ. రైలు అన్నది కేవలం ప్రయాణికులను చేరవేసే యంత్రం కాదు. అది మన దేశం గుండె చప్పుడు. సిగ్నల్ లైట్ల మధ్య, గ్రామాల నుంచి నగరాలకు, సముద్ర తీరాల నుంచి హిమాలయాలకు, ఒక మనసును మరొక మనసుతో కలుపుతూ సాగుతుంది.

ప్రయాణీకుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలో వివిధ రకాల రైళ్లు నడుస్తాయి. భారతీయ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలో రెండో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్. రైల్వేలు ప్రతిరోజూ 13 వేలకు పైగా రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు. రైల్వే మంత్రిత్వ శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని కూడా ప్రారంభించింది. దీని కింద 1000 కి పైగా రైల్వే స్టేషన్లను హైటెక్‌గా మార్చనున్నారు. అటువంటి పరిస్థితిలో, భారతదేశంలో కూడా ప్రైవేట్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి.

భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఇది 2021లో భారత్ గౌరవ్ పథకం కింద ప్రారంభించింది. దీంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం తేజస్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కింది. ఈ సంవత్సరం అక్టోబర్ వరకు తేజస్ ఎక్స్‌ప్రెస్ దాదాపు రూ. 70 లక్షల లాభాన్ని ఆర్జించింది. టిక్కెట్ల అమ్మకం ద్వారా దాదాపు రూ. 3.70 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రైల్వేలు తమ మొదటి ప్రైవేట్‌గా నడిచే రైలుకు స్థిరమైన ప్రారంభాన్ని సూచిస్తోంది. భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లక్నో-ఢిల్లీ మధ్య తేజస్ ఎక్స్‌ప్రెస్ 50 రైల్వే స్టేషన్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అభివృద్ధి చేసింది. ప్రైవేట్ ప్యాసింజర్ రైలు ఆపరేటర్లు దాని నెట్‌వర్క్‌లో 150 రైళ్లను నడపడానికి అనుమతించే రైల్వేల బిడ్ సాధించింది. అక్టోబర్ 5న ప్రారంభమైన దాని ఆపరేషన్ , రైలు సగటున 80-85 శాతం ఆక్యుపెన్సీతో నడిచిందని పేర్కొంది. అక్టోబర్ 5 నుండి అక్టోబర్ 28 వరకు అంటే 21 రోజులు, రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. రైలును నడపడానికి చేసిన ఖర్చు దాదాపు రూ. 3 కోట్లు.

ఈ అత్యాధునిక రైలును నడపడానికి రోజుకు సగటున రూ. 14 లక్షలు ఖర్చు చేస్తుంది. ప్రయాణీకుల ఛార్జీల ద్వారా రోజుకు దాదాపు రూ. 17.50 లక్షలు సంపాదిస్తుంది. లక్నో-ఢిల్లీ మార్గంలో తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలును రైల్వేయేతర ఆపరేటర్, దాని స్వంత అనుబంధ సంస్థ నడుపుతోంది. తన ప్రయాణీకులకు భోజనం, రూ. 25 లక్షల వరకు ఉచిత బీమా, ఆలస్యం అయితే పరిహారం వంటి వివిధ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. ప్రైవేట్ రైలు కార్యకలాపాలు, స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టులపై చొరవలను వేగవంతం చేయడానికి ప్రభుత్వం గత నెలలో కార్యదర్శుల బృందంతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. అయితే, ఆ బృందం మొదటి సమావేశం ఇంకా జరగలేదు.

## భారత మార్కెట్‌కు ఈవీ కార్ల క్యూ..



**న్యూఢిల్లీ:** ఎంజీ విండ్సర్ ఈవీ సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. టాటా నెక్సాన్ ఈవీ అధిగమించి తనదైన ముద్ర వేసింది. ప్రస్తుతం విండ్సర్ ఈవీ 37.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో అమర్చబడి ఉంది. ఈ కారు 331 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అయితే తాజాగా ఎంజీ విండ్సర్ 50 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికను ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ నెలలో అంటే ఏప్రిల్ 2025లో ప్రారంభించాలని భావిస్తున్న ఈ లాంగ్-రేంజ్ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 460 కిలోమీటర్లు ప్రయాణించే అవకాశం ఉంది. హ్యుందాయ్ భారత మార్కెట్లో టాటా నెక్సాన్ ఈవీ వంటి వాటికి పోటీగా కొత్త కాంపాక్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీను లాంచ్ చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి వివరాలు తక్కువగా ఉన్నప్పటికీ ఎలక్ట్రిక్ వెన్యూ 2025 చివరి నాటికి దేశంలో విడుదల కానున్న నెక్ట్-జెన్ ఐసీఈ వెన్యూ ఆధారంగా ఉంటుందని భావిస్తున్నారు. వెన్యూ ఈవీ బహుశా ఈ-జీఎంపీ(కే) ప్లాట్‌ఫారమ్ ఆధారంగా పని చేస్తుంది. ఇది రాబోయే ఇన్‌స్టర్ ఆధారిత ఈవీ కోసం కూడా ఉపయోగించే ఉంది. అయితే ఈ కారు గురించి ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. వెన్యూ ఒకే ఛార్జ్‌పై దాదాపు 400 కిలోమీటర్ల క్లెయిమ్ రేంజ్‌తో వస్తుందని నిపుణులు అంచనా వేస్తుంది.

కియా ఫిబ్రవరి 2025లో భారత మార్కెట్లో సైరోస్‌ను ప్రారంభించింది. ఈ సంవత్సరం చివరి నాటికి లేదా 2026 ప్రారంభంలో ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ భారత మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. సైరోస్ ఈవీ అప్‌డేటెడ్ బంపర్లు, కొత్త ఏరో-ఎఫిషియన్సీ అల్లాయ్ వీల్స్, కొన్ని ఈవీ -నిర్దిష్ట బ్రాండింగ్‌లను పొందుతుందని అంచనా వేస్తున్నారు. బ్యాటరీ ప్యాక్ వివరాలు రహస్యంగా ఉంచినప్పటికీ సైరోస్ ఈవీను ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 400 కిలోమీటర్ల రేంజ్‌తో వచ్చే అవకాశం ఉంది. కియా సైరోస్ ఈవీ టాటా నెక్సాన్ ఈవీ, మహీంద్రా ఎక్స్‌యూవీ400 ఈవీ వంటి వాటికి పోటీనిస్తుంది.

# పంజాబ్‌దే మ్యాచ్..




### సొంత గడ్డపై ఆర్సీబీకి మరో ఓటమి

**బెంగళూరు:** సొంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీపై పంజాబ్ కింగ్స్ సునాయాస విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడ్డాయి. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో ఏకంగా రెండో స్థానానికి ఎగబాకింది.

టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ పంజాబ్ బౌలర్లు అందరూ రాణించారు. పంజాబ్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్), కెప్టెన్ రజత్ పటీదార్ (23) తప్ప మిగిలిన బ్యాటర్లు ఎవరూ పది పరుగులు కూడా చేయలేకపోయారు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 14 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్, ఛాహల్, బ్రార్, జాన్సన్‌కు రెండేసి వికెట్లు తీసుకున్నారు. జేవియర్ ఒక్క వికెట్ తీశాడు.



96 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కూడా ఆరంభంలో త్వరగా వికెట్లు కోల్పోయింది. హాజెల్ వుడ్ (3/14) రాణించడంతో పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ (13), ప్రియాంశ్ (16), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (6), జాస్ ఇంగ్లిష్ (14) త్వరగానే అవుటయ్యారు. అయితే, లక్ష్యం తక్కువగా ఉండడంతో నేహల్ వధేరా (33) సమయోచితంగా రాణించి పంజాబ్‌కు విజయం అందించాడు. దీంతో పంజాబ్ 12.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఇది పంజాబ్‌కు ఈ సీజన్‌లో ఇది ఐదో విజయం. ఆర్సీబీకి మూడో పరాజయం.



## ఐపీఎల్ తొలి మ్యాచ్‌కు 18 ఏళ్లు





### చరిత్ర సృష్టించిన కోహ్లీ, ఇషాంత్

**న్యూఢిల్లీ:** పొట్టి ఫార్మాట్ రూపురేఖల్ని మార్చేసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ దిగ్విజయంగా కొనసాగుతోంది. 2008లో మొదలైన ఈ లీగ్ ప్రతి సీజన్‌లో అభిమానులను అలరిస్తూ వస్తోంది. సరిగ్గా ఇదే రోజు ఏప్రిల్ 18న మొదటి మ్యాచ్ జరిగింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడిన మ్యాచ్ ఇప్పటికీ చిరస్మరణీయమే.

ఎందుకంటే.. కోల్‌కతా ఓపెనర్ బ్రెండన్ మెక్‌కల్లమ్ ఆర్సీబీ బౌలర్లను ఉతికేస్తూ మెరుపు శతకంతో విజృంభించాడు. తద్వారా ఐపీఎల్‌లో మొదటి వంద కొట్టిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కేకేఆర్ నిర్దేశించిన 223 పరుగుల ఛేదనలో రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోని ఆర్సీబీ 82కే కుప్పకూలింది. దాంతో, కోల్‌కతా 140 రన్స్ తేడాతో జయభేరి మోగించింది. ఐపీఎల్ చరిత్రలోనే మొదటిదైన ఈ మ్యాచ్‌కు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.

### కోహ్లీ, ఇషాంత్ మాత్రమే

తొలి సీజన్ మొదటి మ్యాచ్ ఆడిన జట్టులో చాలామంది రిటైర్ అయ్యారు. కొందరు కోచ్‌లుగా, మెంటర్‌గా అవతారం ఎత్తారు. కానీ, ఇద్దరు మాత్రం ఇప్పటికీ కుర్రాళ్లతో పోటీ పడుతూ ఆడుతున్నారు. వాళ్లు ఎవరో తెలుసా.. విరాట్ కోహ్లీ, ఇషాంత్ శర్మ. తొలి మ్యాచ్ నుంచి ఇప్పటికీ ఆడుతున్న క్రికెటర్లుగా వీళ్లు చరిత్ర సృష్టించారు.

**బెంగళూరు తుది జట్టు:** రాహుల్ ద్రవిడ్(కెప్టెన్), వసీం జాఫర్, విరాట్ కోహ్లీ, జాక్వెస్ కలిస్, కామెరూన్ వైట్, మార్క్ బౌచర్(వికెట్ కీపర్), బాలచంద్ర అఖిల్, ఆష్లే నొఫ్కీ, ప్రవీణ్ కుమార్, జహీర్ ఖాన్, సునీల్ జోషి.

**కోల్‌కతా తుది జట్టు:** సౌరవ్ గంగూలీ(కెప్టెన్), బ్రెండన్ మెక్‌కల్లమ్, రికీ పాంటింగ్, డేవిడ్ హస్సీ, మహమ్మద్ హాఫీజ్, లక్ష్మీ రతన్ శుక్లా, వృద్ధిమాన్ సాహా, అజిత్ అగార్కర్, అశోక్ దిండా, మురళీ కార్తిక్, ఇషాంత్ శర్మ.

## గాయంతో ఫిలిఫ్స్ ఔట్..

### గుజరాత్ జట్టులో శ్రీలంక మాజీ కెప్టెన్

**గుజరాత్:** ఐపీఎల్18వ ఎడిషన్‌లో పలు జట్లు కీలక ఆటగాళ్ల సేవల్ని కోల్పోతున్నాయి. గాయపడినవాళ్ల స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటున్నాయి. తాజాగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిఫ్స్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. దాంతో, అతడి స్థానాన్ని మరొక ఆల్‌రౌండర్‌తో భర్తీ చేసింది గుజరాత్. శ్రీలంక





ఆటగాడు దసున్ శనకతో ఈమధ్యే ఒప్పందం చేసుకుంది.

లంక మాజీ కెప్టెన్ అయిన శనక సుదీర్ఘ టీ20 అనుభవం తమకు కలిసి వస్తుందని గుజరాత్ యాజమాన్యం భావిస్తోంది. పొట్టి ఫార్మాట్‌లో అంతర్జాతీయంగా వందకు పైగా మ్యాచ్‌లు ఆడిన శనకకు గుజరాత్ రూ.75 లక్షలు చెల్లించనుంది. ఈ విషయాన్ని గుజరాత్ యాజమాన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది.

### సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి..

గుజరాత్ స్క్వాడ్‌లోని ఫిలిఫ్స్ ఒక్క మ్యాచ్ కూడా పూర్తిగా ఆడకుండానే ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో అతడు సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మైదానంలోకి వచ్చాడు. అయితే.. ఫీల్డింగ్ చేస్తుండగా గజ్జల్లో గాయమైంది. దాంతో, అతడు నొప్పితో మైదానం వీడాడు. వైద్య పరీక్షల అనంతరం ఫిలిఫ్స్‌కు విశ్రాంతి అవసరమని చెప్పారు. అందువల్ల ఈ కివీస్ ఆల్‌రౌండర్ స్వదేశం బయల్దేరి వెళ్లాడు. అతడి స్థానంలో.. అంతే ప్రతిభావంతుడైన శ్రీలంక మాజీ సారథి దసున్ శనకను తీసుకుంది గుజరాత్ ఫ్రాంఛైజీ. ఐపీఎల్‌లో గుజరాత్ తరఫున ఆడడం ఇది రెండోసారి. ఇంతకు ముందుఈ చిచ్చరపిడుగు 2023లో మూడు మ్యాచ్‌లు ఆడాడు. మరోసారి చెలరేగిపోయేందుకు సిద్ధమవుతున్నాడీ లంక క్రికెటర్.

# సింగపూర్‌లో ఐసీసీ వార్షిక సదస్సు..

### ఆ మూడు కీలక నిర్ణయాలు తీసుకుంటారా..?

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో పలు మార్పులకు సిద్ధమైన ఐసీసీ త్వరలోనే మరోసారి సమావేశం కానుంది. ఈసారి జరుగబోయే వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఈసారి సింగపూర్ వేదికగా మీటింగ్ జరుగనుంది. జూలై మూడో వారంలో ఈ మీటింగ్ నిర్వహించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. వరల్డ్ క్రికెట్ కమిటీ సిఫారసుల నేపథ్యంలో సింగపూర్ భేటీపై ఆసక్తి నెలకొంది. అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి వార్షిక సమావేశం ఇదే కావడం విశేషం.

ఈ మధ్యే జింబాబ్వేలోని హరారే వేదికగా ఐసీసీ కీలక సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు అందరూ వార్షిక సమావేశం వేదిక, తేదీలపై చర్చించారు. ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ అయిన ఇమ్రాన్ ఖవాజా ప్రతిపాదన మేరకు సింగపూర్‌లో క్రికెట్ పురోగతికి అవసరమైన తీర్మానాలు తీసుకోవాలని నిర్ణయించారు. సౌరభ్ గంగూలీ నేతృత్వంలోని క్రికెట్ కమిటీ సూచించిన మార్పులు, చేర్పులపై వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.






### చర్చించే అంశాలు ఇవే..

ఐసీసీ వార్షిక సమావేశంలో ప్రధానంగా చర్చించే అంశాలు ఇప్పటికే ఖరారు అయ్యాయి. వన్డేల్లో రెండో బంతిని వినియోగించడాన్ని రద్దు చేయడం, టెస్టుల్లో టైమర్‌ను ప్రవేశ పెట్టడం, టీ20ల్లోనూ అండర్ -19 వరల్డ్ కప్ నిర్వహించడం వంటివి ముఖ్యమైనవి. వన్డేలు, టీ20ల్లో అమలు చేస్తున్న టైమర్ విధానం విజయవంతం కావడంతో సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ ఈ పద్ధతిని తీసుకురావాలని ఐసీసీ భావిస్తోంది.

ఈ నిబంధన అమల్లోకి వస్తే పూర్తి అయిన 60 సెకన్లలో మరో ఓవర్ వేయాల్సి ఉంటుంది. దాంతో, ఒక్క రోజులో 90 ఓవర్లు పూర్తి చేయడం సాధ్యమవుతుంది. ఇక మూడోది.. వన్డే తరహాలోనే టీ20ల్లోనూ అండర్ -19 వరల్డ్ కప్ పోటీలు నిర్వహించడం. తద్వారా పొట్టి ఫార్మాట్‌కు విశేష ప్రచారం కల్పించాలనేది ఐసీసీ ఉద్దేశం.

## బద్రి.. రీ రిలీజ్‌కు
# సన్నాహాలు



**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్‌లో పూరి జగన్నాథ్‌ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

## గుడి కావాలంటున్న
# ఊర్వశి రౌతేలా



టాకీస్: వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌతేతా... ఆఫ్ స్క్రీన్‌లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.

# వేశ్య పాత్రలో కనిపిస్తా..
## కానీ అలాంటి సీన్స్ మాత్రం ఉండవు..: బిందు మాధవి



టాకీస్: అచ్చ తెలుగమ్మాయి.. ఒక్క సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి పేరు సంపాదించుకుంది. కానీ ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. తమిళంలో వరుస సినిమా ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. ఇప్పుడిప్పుడే తెలుగులోకి రీఎంట్రీ ఇస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా వేశ్య పాత్రలో కనిపించనున్నట్లు టాక్. ఈ క్రమంలోనే తన పాత్ర గురించి క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలుగు సినీపరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అచ్చ తెలుగమ్మాయి అయినప్పటీక ఒక్క సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో ఆఫర్స్ రాలేదు. దీంతో కొన్ని చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు పోషించింది. ఇక కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. తాజాగా వేశ్య పాత్రలో కనిపించనున్నట్లు టాక్. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ బిందు మాధవి. తెలుగు చిత్రపరిశ్రమలో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. దాదాపు 15 ఏళ్లుగా ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తోంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస సినిమాల్లో నటిస్తుంది ఈ ముద్దుగుమ్మ. కొన్నాళ్లపాటు సైలెంట్ అయిన బిందు మాధవి.. ఇటీవలే తెలుగు బిగ్ బాస్ ఓటీటీలోకి అడుగుపెట్టి విజేతగా నిలిచింది. ఈ షోతో లేడీ సింగం అంటూ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ షో తర్వాత సైతం తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. తాజాగా ఈ అమ్మడు ధండోరా అనే తెలుగు సినిమాలో ఛాన్స్ కొట్టేసినట్లుగా టాక్. ముఖ్యంగా ఈ సినిమాలో ఆమె వేశ్య పాత్రలో కనిపించనుందని సమాచారం. దాంతో ఈ మూవీపై నెట్టింట రూమర్స్ తెగ వైరలవుతున్నాయి. ఇందులో ఆమె పాత్ర బోల్డ్ సీన్స్ లో కనిపించనుందని.. కెరీర్ మొత్తంలో ఎప్పుడూ లేని విధంగా హద్దులు దాటి కనిపించేందుకు రెడీ అయ్యిందంటూ రూమర్స్ హల్చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ రూమర్స్ పై క్లారిటీ ఇచ్చింది బిందు మాధవి టీం. ఈ చిత్రంలో తాను వేశ్య పాత్రలో కనిపించనున్నానని.. కానీ అందులో బోల్డ్ సీన్స్, అడల్ట్ కంటెంట్ అస్సలు ఉండదని చిత్రయూనిట్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమాను అన్ని వర్గాల అడియన్స్ చూసేందుకు వీలుగా తెరకెక్కిస్తున్నారని టాక్. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాకు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తుండగా.. రవీంద్ర బెనర్జీ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బింధు మాధవి పాత్రలో ప్రధానంగా ఉ ండనుందని.. ఎక్కువగా భావోద్వేగాలను చూపించే కంటెంట్ ఉంటుందని.. ప్రతి ఒక్కరు ఎమోషనల్ అయ్యే విధంగా ఉంటుందని అంటున్నారు మేకర్స్.

# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది
## నటుడు మంచు విష్ణు వెల్లడి



**టాకీస్:** మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.

## సుకుమార్ చేతుల మీదుగా దూరదర్శని మూవీ 'అపనా తనామనా' లిరికల్ వీడియో విడుదల

టాకీస్: సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెలుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు. సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ" నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది.



అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది.1990వ నేపథ్యంలో అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం ఎంతో రీసెర్చ్ చేసి దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు"అని తెలిపారు. సువిక్షిత్ బొజ్జ, గీతిర రతన్, భద్రం, కృష్ణా రెడ్డి, కిట్టయ్య, చలపతి రాజు, జెమిని సురేష్, జి.భాస్కర్, భద్రమ్, లావణ్య రెడ్డి, తేజ చిట్టూరు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ: నారాయాణ ఆవుల, డైలాగ్స్: కాకర్ల చరణ్, లక్ష్మణ్.కె, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: జె.సుబ్బారెడ్డి, సంగీతం: ఆనంద్ గుర్రాన.

## థగ్ లైఫ్ నుంచి
# ఫస్ట్ సింగిల్ విడుదల

టాకీస్: కమల్ హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో భారీ తారాగణంతో ఈ చిత్రం రూపొందుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం అందరినీ ఆకట్టు-కుంటోంది. ఈ పాటకు కమల్ హాసన్ లిరిక్స్ అందించారు. ఆయనతో పాటు- శింబు కూడా ఈ పాటలో చిందేశారు. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.




Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.